# బిఎస్ఎన్ఎల్-డిఓటి పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి!
# పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం 29 జనవరి 2010న ప్రదర్శనలను జయప్రదం చేయండి!

**- ఆలిండియా బిఎస్ఎన్ఎల్-డిఓటి పెన్షనర్స్ అసోసియేషన్**

**- బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్**

6వ వేతన సంఘం నివేదిక ప్రకారం డిఓటిలో రిటైరైనవారు, బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన తర్వాత రిటైరైనవారు కలిపి టెలికాం డిపార్టుమెంటులో దాదాపు లక్షన్నర నుండి పెన్షనర్లు వున్నారు. నియామకాలు తగినంతగా లేని కారణంగా రాబోయే రోజులలో ఉద్యోగుల కంటే పెన్షనర్లే ఎక్కువగా వుంటారు. 'నేటి ఉద్యోగే రేపటి పెన్షనర్' కనుక ప్రస్తుత ఉద్యోగులు కూడా పెన్షనర్ల సమస్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సి వుంది.

ఈ క్రింది డిమాండ్ల సాధన కోసం 'ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్-డిఓటి పెన్షనర్స్ అసోసియేషన్' మరియు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ కలిసి 29.1.2010న అందరు ఉద్యోగులు మరియు పెన్షనర్స్‌తో కలిసి ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చాయి.

**1) ఆరవ వేతన సంఘం పెన్షనర్లకు ఇచ్చిన అన్ని బెనిఫిట్స్ 1.1.2006 ముందు రిటైరైన డిఓటి/బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వర్తింపజేయాలి**

గ్రాట్యుటీ పెంపు, చివరినెల వేతనం ఎక్కువగా వుంటే దానిపై పెన్షను చెల్లింపు ఫ్యామిలీ పెన్షను పెంపు లాంటి పెన్షను రూల్సులోని మార్పులను 1.1.2006 కంటే ముందు డిఓటి/బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన ఉద్యోగులకు వర్తింపజేయడం లేదు. దీనికి మేనేజ్‌మెంట్ సహేతుకమైన కారణాలు కూడా చూపడం లేదు. కనుక ఈ మార్పులను అందరు పెన్షనర్లకూ వర్తింపజేయాలి.

**2) 1.1.2007 కంటే ముందు రిటైరైన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు 50% డి.ఎ. విలీనం మరియు పెన్షను పెంపు వర్తింపజేయాలి**

బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన ఉద్యోగులకు పెన్షను రూల్సులోని రూలు 37-ఎలో 'పెన్షను పెంపు' పై ఎలాంటి ఆదేశాలు లేని కారణంగా అస్తవ్యస్తంగా తయారైంది.

1.1.2007 తర్వాత రిటైరైన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు 50% డి.ఎ. విలీనం అంశాన్ని లెక్కలోకి తీసుకుని పెన్షనరీ బెనిఫిట్స్ ఇచ్చారు. 1.1.2007 కంటే ముందు రిటైరైన బిఎస్ఎన్ఎల్/డిఓటి ఉద్యోగులకు 50% డి.ఎ. మెర్జరు మరియు పెన్షను పెంపును డిఓటి/డిపిఇ/డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ నిరాకరించాయి. అయితే వీరికి పెన్షను పెంచాలంటే, సిడిఏ స్కేళ్ళపై పెంచాలని 19.9.2003న డిపార్టుమెంటు ఆఫ్ పెన్షను ఆదేశాలు వున్నందున, వీరందరి పెన్షనులు సిడిఏలోకి మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కనుక వీరికి కూడా 50% డి.ఎ. విలీనం చేసి, పెన్షను పెంచాలని డిమాండ్ చేస్తున్నాం.

**3) బిఎస్ఎన్ఎల్ ఏర్పడే సమయంలో మొదటి పదినెలలలో రిటైరైన ఉద్యోగులకు జరిగిన అనామలీని తొలగించాలి**

బిఎస్ఎన్ఎల్ ఏర్పడిన 1.10.2000 తర్వాత మొదటి పది నెలలలో రిటైరైన ఉద్యోగులకు కొంతకాలం సిడిఏ, కొంతకాలం ఐడిఏ స్కేళ్ళు వుండటం వల్ల పెన్షను తగ్గిపోతోంది. ఈ అనామలీని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.

**4) రిటైరైన ఉద్యోగికి మెడికల్ స్కీంను మెరుగుపర్చాలి**

డిఓటి పెన్షనర్లకు నెలకు రూ. 1000 మెడికల్ అలవెన్సు ఇవ్వాలి.

పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఆలిండియా బిఎస్ఎన్ఎల్ - డిఓటి పెన్షనర్ల అసోసియేషన్ 29.1.2010న ప్రదర్శనల కోసం పిలుపునిచ్చింది. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఈ పిలుపుకు మద్దతు పలికింది.

కనుక ఉద్యోగులు/పెన్షనర్లు భారీ సంఖ్యలో పాల్గొని ఈ ప్రదర్శనలు జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం.

25.01.2010
హైదరాబాద్

**- ఆలిండియా బిఎస్ఎన్ఎల్-డిఓటి పెన్షనర్స్ అసోసియేషన్**

**- బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన**